ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

రాజన్న సిరిసిల్ల

5★★★ జిల్లా వార్తలు

మంగళవారం 1 అక్టోబరు 2024



సమస్యలను సత్వరమే పరిష్కరించాలి 8

రైతన్నకు బాసటగా ప్రజా ప్రభుత్వం 8

వృద్ధాప్యంలో భరోసా



మండెపల్లి ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమం

- మలి సంధ్యలో ఆశ్రయమిస్తున్న ప్రభుత్వ వృద్ధాశ్రమాలు
- ఆదర్శంగా మండెపల్లి, ఎల్లారెడ్డిపేట సెంటర్లు
- రెండు ఆశ్రమాల్లో ఆటాపాటలతో సేవలు
- నేడు వయోవృద్ధుల దినోత్సవం

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

మనిషి జీవిత చక్రంలో చివరి దశ వృద్ధాప్యం. ఈ వయస్సులో కొందరు అందరూ ఉన్న అనాథలుగా మిగిలిపోతున్నారు. మరికొందరు విధిరాతలో ఒంటరవుతున్నారు. నాన్నగా, అమ్మగా పిల్లల చదువులు, ఉద్యోగాలు పెళ్లిళ్ల వరకు జీవితాలను దారబోసినా మలి దశలో ఆత్మీయత, అనురాగాలకు దూరమవుతున్నారు. ఆదరించే వారు లేకపోవడంతో వృద్ధాశ్రమాలకు చేరుకుంటున్నారు. దాతలు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వృద్ధాశ్రమాల్లో జీవితాన్ని గడుపుతున్నారు. జిల్లాలోని ఎల్లారెడ్డిపేటలో ప్రభుత్వం తరఫున గతేడాది ఫిబ్రవరిలో రాష్ట్రంలోనే తొలి వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేశారు. మరో ఆరు నెలలకు తంగళ్లపల్లి మండలం మండెపల్లిలో అధునిక వసతులతో రెండో వృద్ధాశ్రమం అందుబాటులోకి తీసుకొచ్చారు. శేషజీవితాన్ని సంతోషంగా గడపడానికి తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి వృద్ధాశ్రమాలకు చేరుతున్నారు. మంగళవారం అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం...

అనుబంధాల నిలయం

మలిసంధ్యలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వృద్ధుల ఆశ్రమం, డే కేర్ సెంటర్ అండగా నిలుస్తోంది. రూ.40 లక్షల నిధులతో ఆధునిక వసతులను కేంద్రం ఏర్పాటు చేశారు. 2023 ఫిబ్రవరి 28న గత ప్రభుత్వం కేంద్రాన్ని ప్రారంభించింది. సెంటర్‌లో 25 మంది వృద్ధులకు ఆశ్రయం కల్పించేందుకు ఏర్పాట్లు ఉన్నాయి. ప్రస్తుతం 12 మంది ఆశ్రయం పొందుతున్నారు. ఇప్పటి వరకు దాదాపు 40 మంది వృద్ధులను వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి అప్పగించారు. ఉన్నవారి బాగోగులు చూసుకునేందుకు కేంద్రం కో-ఆర్డినేటర్, ఏఎన్ఎం, వంట మనిషి, సహాయకుడు విధులు నిర్వర్తిస్తున్నారు. వృద్ధుల కోసం విశ్రాంత గది, కాలక్షేపానికి టీవీ, న్యూస్ పేపర్ ఉంటాయి. భోజనశాల, పడుకునేందుకు 25 పడకలు, దోమ తెరలు, ఆట వస్తువులు అందుబాటులో ఉన్నాయి. వేసవిలో ఎండ తీవ్రత తట్టుకోలేకపోతున్నారని గమనించి పడక గదిలో ఏసీని ఏర్పాటు చేశారు. వృద్ధులకు యోగా, ఆహ్లాదం పంచేందుకు పార్కు, నడక దారి, రంగురంగుల పూలమొక్కలను పెంచుతున్నారు. నిత్యం ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. తంగళ్లపల్లి మండలం మండెపల్లిలో అధునిక వసతులతో రెండో వృద్ధాశ్రమాన్ని ఐదు నెలల వ్యవధిలోనే ప్రారంభించారు. వృద్ధాశ్రమంలో 24 మంది ఆశ్రయం పొందుతున్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా నిరంతరం పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి.



ఎల్లారెడ్డిపేట ఆశ్రమంలో టీవీ చూస్తున్న వృద్ధులు

పండుటాకులకు అండగా చట్టం

వృద్ధాప్యంలో నిరాదరణకు గురవుతున్నవారికి జవసత్వాలు నింపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు తీసుకొచ్చాయి. కేంద్ర ప్రభుత్వం 2007లో తల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ సంక్షేమ చట్టాన్ని తీసుకొచ్చింది. దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పలు చట్టాలను అమలు చేస్తోంది. వృద్ధాప్యంలో ఉన్న వారు తమపిల్లలు పట్టించుకోకపోతే జిల్లా సంక్షేమ శాఖలో ఫిర్యాదు చేయవచ్చు. జిల్లాలో 40 వేల వరకు వృద్ధులు ఉన్నారు. 70 ఏళ్ల దాటిన పింఛన్ దారులు 11 వేలకు పైగా ఉన్నారు.

వసతులు బాగున్నాయి..



- నగునూరి కనకవ్వ

ఇంట్లో లేని వసతులన్నీ ఉన్నాయి. పది సంవత్సరాల క్రితం భర్త చనిపోయాడు. వయోభారం పైన పడడంతో పని చేయడం కష్టమైంది. ఏడాది క్రితం వృద్ధాశ్రమంలో చేరాను. చక్కగా చూసుకుంటున్నారు.

ఇక్కడ అందరూ బంధువులే



- పయ్యావుల ఆంజయ్య

వృద్ధాశ్రమంలోని అందరూ నాకు బంధువులే. కటుంబం నన్ను వద్దనుకుంది. వృద్ధాశ్రమం చేరదీసి అన్ని వసతులు అందిస్తోంది. ఈ మధ్యనే చూపు మందగిస్తే కన్ను ఆపరేషన్ చేయించారు.

ఏ లోటూ రాకుండా చూస్తున్నాం



- లక్ష్మీరాజం, జిల్లా సంక్షేమ శాఖ అధికారి

రెండు ప్రభుత్వ వృద్ధశ్రమాల ద్వారా వృద్ధులకు ఏ లోటూ రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. అన్ని హంగులతో సకల సౌకర్యాలు కల్పించాం. మలి సంధ్యలో ఆనందంగా గడిపేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాం.

'ఆరోగ్య జాతర'లో కలెక్టర్



సమావేశంలో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

సిరిసిల్ల, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మహిళలు, పిల్లలు, వికలాంగులు వయోవృద్ధుల శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సోమవారం కరీంనగర్ మానకొండూర్‌లో పోషణ ఆరోగ్య జాతర కార్యక్రమం సందర్భంగా మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. సమావేశానికి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క బుధవారం నుంచి ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాలు దేశంలోనే ఆదర్శంగా నిలవాలని సూచించారు.

ఇసుకకు అనుమతులు ఇవ్వండి

సిరిసిల్ల కలెక్టరేట్, సెప్టెంబరు 30 : వేములవాడ మున్సిపాల్టీ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ఇసుకకు అనుమతులు ఇవ్వాలని వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్ రామతీర్థపు మాధవిరాజు కోరారు. కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝాకు వినతి పత్రాన్ని అందించారు. పనుల జాప్యానికి ఇసుక కారణమవుతోందని కలెక్టర్ స్పందించి పనులు త్వరగా పూర్తయ్యేయ్యేలా చూడాలని కోరారు.

నేటి నుంచి డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

సిరిసిల్ల కలెక్టరేట్, సెప్టెంబరు 30: డీఎస్సీ 2024లో ఎంపికైన అభ్యర్థుల వివరాలను సిరిసిల్ల డీఈవో వెబ్‌సైట్‌లో ఉన్నట్లు డీఈవో రమేష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం నుంచి 4వ తేదీ వరకు సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ బాలికల ఉన్నత పాఠశాలలో సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు హాజరు కావాలని తెలిపారు.

సెస్ బకాయిలను వాయిదా పద్ధతిలో చెల్లించాలి

సిరిసిల్ల రూరల్, సెప్టెంబరు 30: జిల్లాలోని సహకార విద్యుత్ సరఫరా సంస్థ పరిధిలో అధిక మొత్తంలో బకాయిలు ఉన్నావారు వాటిని మూడు లేదా నాలుగు విడతలుగా చెల్లించేందుకు అవకాశం కల్పించినట్లు సెస్ ఎండీ శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెస్ పరిధిలో ఉన్న వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఖాళీ స్థలాలు అపరిశుభ్రంగా ఉంటే జరిమానా

సిరిసిల్ల, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఖాళీ స్థలాలు, నివాస గృహ సముదాయాల్లో ఖాళీ స్థలాలు అపరిశుభ్రంగా ఉంటే జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహాత్ అలీ బేగ్ ఒక ప్రకటనలో తెలిపారు. చెట్ల పొదలు, చెత్తాచెదారం ఉన్న స్థలాలను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. దోమల వృద్ధితో వైరల్ జ్వరాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్లాట్లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని, కంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని లేని పక్షంలో చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

నేరాల నియంత్రణకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



ధర్మారంలో మాట్లాడుతున్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

కోనరావుపేట, సెప్టెంబరు 30: నేరాల నియంత్రణకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని, ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో సోమవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ప్రజల్లో భద్రతా భావం, సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించనున్నట్లు చెప్పారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలన్నారు. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు కిరణ్ కుమార్, అశోక్ పాల్గొన్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యం.. చిన్నారి ప్రాణాలు తీసింది

- బస్సు రివర్స్ తీస్తుండగా ఘటన
- బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడానికి వచ్చి అనంతలోకాలకు..

సిరిసిల్ల క్రైం, సెప్టెంబరు 30 : డ్రైవర్ నిర్లక్ష్యం చిన్నారిని బలితీసుకుంది. రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండలంలో చోటు చేసుకున్న సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. ముస్తాబాద్ మండలం నామాపూర్‌కు చెందిన సల్కం మనోజ్ఞ(5) మండలకేంద్రంలోని మహర్షి పాఠశాలలో ఒకటోతరగతి చదువుతోంది. సోమవారం ఉదయం నామాపూర్‌లోని తన ఇంటి నుంచి పాఠశాలకు చెందిన బస్సులో ముస్తాబాద్‌కు వచ్చింది. వారం రోజుల నుంచి చిన్నారికి జ్వరం రావడంతో పాఠశాలకు రాలేదు. మరో రెండు రోజులైతే దసరా సెలవులు ఉండడంతో సోమవారం స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు ఉన్నాయని తెలుసుకొని కొత్త దుస్తులతో ఎంతో ఆనందంగా పాఠశాలకు వచ్చింది. పాఠశాలగ్రౌండ్‌లో బస్సు దిగిన చిన్నారి నడుచుకుంటూ తరగతిగదికి వెళ్తున్న క్రమంలో డ్రైవర్ బస్సును రివర్స్ తీయడంతో చిన్నారి కింద పడిపోయింది. బస్సు టైర్లు మనోజ్ఞ తల పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ముస్తాబాద్ మండలం నామాపూర్‌కు చెందిన సల్కం వెంకటవ్వ, భూమయ్య దంపతులకు పిల్లలు లేకపోవడంతో కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం ఇస్కాన్ గ్రామానికి చెందిన మనోజ్ఞను దత్తత తీసుకొని పెంచుకుంటున్నారు. చిన్నారి తండ్రి భూమయ్య ఉపాధికోసం గల్ఫ్ వెళ్లగా తల్లి వెంకటవ్వ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తోంది. చిన్నారి మరణవార్త తెలుసుకున్న కుటుంబసభ్యులు పాఠశాలకు చేరుకున్నారు. పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. స్కూల్ ఆవరణలో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తమ కూతురిని ఏడాది క్రితమే పాఠశాలలో చేర్పించామని, ఇంతలోనే ఈ దుర్ఘటన జరిగిందని తల్లి, కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ, డీవైఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా చేశారు. విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని, పాఠశాల గుర్తింపు రద్దుచేసి పాఠశాల యాజమాన్యంపై క్రిమనల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న జిల్లా విద్యాధికారి పూర్తి వివరాలు సేకరించి పైఅధికారులకు పంపించారు. విద్యార్థి. సంఘాల ఆందోళన ఉధృతం కావడంతో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు చంద్రశేఖర్ రెడ్డి, సర్వర్, సీఐ మొగిలి, ఆర్డీవో ఎల్ రమేష్, డీఈవో రమేష్, అసిస్టెంట్ మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రజిని దేవి, ఎస్సై గణేష్ పరిస్థితిని అదుపులోనికి తీసుకొచ్చారు. ఈ సంఘటనపై బస్సు డ్రైవర్‌తోపాటు, స్కూల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేష్ తెలిపారు. అనంతరం చిన్నారి మృతదేహన్ని పోస్టు మార్టం నిమిత్తం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు.



మనోజ్ఞ(ఫైల్)

మహర్షి పబ్లిక్ స్కూల్ సీజ్

ముస్తాబాద్ మండలంలోని మహర్షి పబ్లిక్ స్కూల్‌లో ఉదయం జరిగిన ప్రమాదంలో చిన్నారి చనిపోయిన ఘటనపై జిల్లా విద్యాధికారి డీఈవో రమేష్‌కుమార్ స్పందించారు. మహర్షి పబ్లిక్ స్కూల్‌ని సీజ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలి

- అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ

సిరిసిల్ల, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సహకార రంగంలో ప్రత్యేకంగా నిలుస్తున్న బ్యాంక్ అభివృద్ధికి సభ్యులందరూ సహకరించాలని బ్యాంక్ నుంచి రుణాలు పొందిన వారు క్రమం తప్పకుండా కిస్తీలు చెల్లించాలని అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం సిరిసిల్లలోని పద్మశాలి కల్యాణ భవనంలో సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ 38వ మహాసభ నిర్వహించారు. 203- 24 సంవత్సరానికి సంబంధించి జమా, బడ్జెట్ ఖర్చులు, లాభనష్టాలను ఆమోదించారు. 2024- 25 సంవత్సరానికి రూపొందించిన అంచనా బడ్జెట్ రూ.12 కోట్లను అమోదించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ బ్యాంక్ సేవలను మరింత విస్తరించడానికి చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. గతేడాది మార్చి వరకు రూ.1.95 కోట్లు వాటా ధనం ఉండగా ఈ సంవత్సరం మార్చి వరకు 2.12 కోట్లకు చేరిందన్నారు. గడిచిన సంవత్సరం బ్యాంక్ డిపాజిట్లు రూ.91.36 కోట్లు ఉండగా ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.94.15 కోట్లకు చేరినట్లు చెప్పారు. వడ్డీ రేట్లు 8.75 శాతం, సీనియర్ సిటిజన్‌లకు 9.25 శాతం చెల్లిస్తున్నామన్నారు. డిపాజిట్లు, ఖాతాదారులకు బీమా సౌకర్యం కల్పించామన్నారు. బ్యాంక్ ద్వారా 2022 - 23 ఆర్థిక సంవత్సరం రూ.60.23 కోట్లు రుణాలు ఇవ్వగా 2023- 24 ఆర్థిక సంవత్సరంలో రూ 64.68 కోట్లకు చేరిందన్నారు. బ్యాంక్ లాభాలకు సంబంధించి రూ.88.77 లక్షల ఆదాయం వచ్చిందని, గతేడాది కంటే రూ.33.05 లక్షలు పెరిగిందని అన్నారు. బ్యాంక్ సీఈవో పత్తి పాక శ్రీనివాస్ బ్యాంక్ ప్రగతి నివేదికలను అందించారు. బ్యాంక్ 6906 మంది సభ్యులు ఉన్నారని, బ్యాంక్ ద్వారా ఇతర బ్యాంకుల్లో రూ 33.63 కోట్ల పెట్టుబడులు పెట్టామని తెలిపారు. ప్రభుత్వ సెక్యూరిటీలో రూ.19.35 కోట్లు డిపాజిట్లు ఉన్నాయన్నారు. అనంతరం ప్రతినిధులు ఎంపిక, బ్యాంక్ విస్తరణ బైలా సవరణలపై చర్చించారు. బ్యాంక్ వైస్ ఛైర్మన్ అడ్డగట్ల మురళి, డైరెక్టర్లు గుడ్ల సత్యానందం, చొప్పదండి ప్రమోద్, పాటి కుమార్ రాజు, బుర్ర రాజు, వేముల చుక్కమ్మ, అడ్డగట్ల దేవదాస్, ఎనగందుల శంకర్, వలుస హారిణి, పత్తిపాక సురేష్, కోడం సంజీవ్, బీసీవో సూపరింటెండెంట్ రమాదేవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఛైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ

రాజన్న ఆలయంలో బొడ్డెమ్మ వేడుకలు



ఆలయ ఆవరణలో బొడ్డెమ్మ వేడుకల్లో మహిళలు

వేములవాడ రూరల్, సెప్టెంబరు 30: వేములవాడ రాజన్న ఆలయంలో సోమవారం బొడ్డెమ్మ వేడుకలను నిర్వహించారు. మహిళలు బొడ్డెమ్మను కొలుస్తూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆడారు. అనంతరం ఆలయ ధర్మ గుండంలో నిమజ్జనం చేశారు.

పారిశుధ్య కార్మికుల సంక్షేమంపై దృష్టి



మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్

సిరిసిల్ల, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సంక్షేమం దృష్ట్యా రూ.19 లక్షలతో అవసరమైన లైవారీ వస్తువులు అందించడానికి కౌన్సిల్ నిధులు మంజూరు చేసింది. సోమవారం ఛైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి అధ్యక్షతన సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. 12 అంశాలపై కౌన్సిల్ చర్చించింది. నిరంతరం పట్టణ అభివృద్ధికోసం పారిశుధ్య పనుల్లో శ్రమిస్తున్న 275 మంది కార్మికులకు లైవారికి సంబంధించి చీరలు, ఖాకీ కలర్ డ్రెస్సులు, కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు టవల్స్ ఇవ్వడానికి నిధులు మంజూరు చేశారు. సిరిసిల్లలోని పబ్లిక్ టాయిలెట్ల మరమ్మతుకు, నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేశారు. వివిధ వార్డుల్లో డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణ పనులకు రూ.8 లక్షలు మంజూరు చేశారు. సిరిసిల్ల పాత బస్టాండ్‌లో దామోదరం సంజీవయ్య విగ్రహాన్ని ఆర్అండ్‌బీ రోడ్డు డివైడర్ల మధ్యలోకి మార్చాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, వైస్ ఛైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కోడెమొక్కు వేములవాడ దేవస్థానం ప్రత్యేకత

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- రెండో విడత కోడెల పంపిణీ

వేములవాడ కల్చరల్, సెప్టెంబరు 30 : దేశంలోనే కోడెమొక్కు గల ప్రత్యేకమైన ఆలయంగా వేములవాడ రాజన్న క్షేత్రం నిలుస్తుందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ తిప్పాపూర్ గోశాలలో గోపూజ నిర్వహించిన అనంతరం రెండవ విడుత ఉచిత కోడెల పంపిణీని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణకాశీగా పేరుగాంచిన రాజన్న క్షేత్రం నిత్యం భక్తులతో కోలాహలంగా కనిపిస్తుందన్నారు. కోరిన కోరికలు తీర్చాలని భక్తులు రాజన్నకు నిజ కోడెమొక్కులు చెల్లించుకుంటున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా కోడెమొక్కులు చెల్లించే ఆచారం వేములవాడ రాజన్న ఆలయంలోనే చూస్తామని తెలిపారు. అర్హులైన పేద రైతులకు రెండో విడత కోడెలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో పేద రైతులకు కోడెలను అందిస్తున్నామన్నారు. గతంలో తాను దేవస్థానం ఛైర్మన్‌గా ఉన్న సమయంలో కోడెలను పంపిణీ చేశామన్నారు. మూడు నెలల క్రితం 1600పైగా కోడెలను పంపిణీ చేశామన్నారు. రాజన్న ప్రసాదంగా కోడెలను భావించాలని, గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలు, ఆవులు ఇతరాత్ర పనులకు వినియోగించుకోకుండా అర్హులకు మాత్రమే అందేలా పారదర్శకంగా గుర్తిస్తున్నామని అన్నారు. కోడెలను పొందిన రైతులు దైవ రూపంగా భావించి చూసుకోవాలన్నారు. వీటిని ఇతరులకు విక్రయించడానికి వీలు లేదని, సొంత వ్యవసాయానికి మాత్రమే వినియోగించుకోవాలని అన్నారు. అనుమతులను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయానికి గత బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటాయించిందన్నారు. ఈవో వినోద్‌రెడ్డి, తహసీల్దార్ మహేష్‌కుమార్, ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బింగి మహేష్ నాయకులు సాగరం వెంకటస్వామి, పుల్కం రాజు, నాగుల విష్ణుప్రసాద్, అక్కనపల్లి నరేష్, అంబటి చంద్రశేఖర్ యాదవ్, చిలివేరి శ్రీనివాస్, వనపట్ల ప్రభాకర్‌రెడ్డి, ఇప్పపూల అజయ్, ఎర్రం ఆగయ్య తదితరులు ఉన్నారు.



రైతులకు కోడెలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30, 9.45,12.15,12.25,12.30 ,12.45,1.00,3.30,3.45, 3.45,4.00,4.15,6.45,7.00, 7.05,7.15,7.30,10.00, 10.05,10.25,10.30,10.45	జిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15, 11.35,11.55,12.15,2.20, 2.50,3.10,3.30,3.50,5.55, 6.25,6.45,7.05,7.25,9.30,10.00, 10.20,10.30,10.40,11.00	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30, 10.00,11.35,11.55,12.10,	నెక్లెస్ సత్య - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15, 12.40,2.20,2.50,3.50,5.55,6.25, 7.00,7.25,9.30,10.00,10.30,	సినిపొలిస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20
		సినిపొలిస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20
		సినీటౌన్ - మియాపూర్

MASS JATHARA



వరంగల్ | నిజామాబాద్ | ఆదిలాబాద్ | మెదక్ | ఖమ్మం | మహబూబ్‌నగర్ | కరీంనగర్ | నల్గొండ | రంగారెడ్డి | రాయచూర్

నేదునూర్‌లో గుడిసె దగ్ధం

తిమ్మాపూర్, సెప్టెంబరు 30: మండలంలోని నేదునూర్ గ్రామంలో వెల్పుల నర్సయ్యకు చెందిన గుడిసెకు ఆదివారం సాయంత్రం మంటలు అంటుకొని పూర్తిగా దగ్ధం అయింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో విద్యుత్ సరఫరా కూడా లేదని గుడిసెకు ఎలా నిప్పు అంటుకుందోనని తెలియదన్నారు. మంటలు అంటుకున్న సమయంలో గుడిసెలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పిందన్నారు. సామగ్రి, కొన్ని విలువైన పత్రాలు అగ్నికి ఆహుతయ్యాయని తమను ఆదుకోవాలని బాధితుడు నర్సయ్య విజ్ఞప్తి చేశారు.

అక్టోబర్ 3న బ్రహ్మాండమైన విడుదల




లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి	విమల్ - అమీర్‌పేట	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి			జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఎం.పి మాల్ - కాచిగూడ		మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	జిఎస్ఎమ్ - మదీనగూడ		ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	నెక్లెస్ సత్య - కవాడిగూడ		ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఆశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్		టివోలి - సికింద్రాబాద్
PVR గలేరియా - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి		
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	
	మంత్రామాల్ - అత్తాపూర్	సినిపొలిస్ - బాలానగర్	మూవీమ్యాక్స్ -
	సుధా - శాలిబండ	సినిపొలిస్ - చందానగర్	
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	సినీటౌన్ - మియాపూర్	
ఎస్2 - వరంగల్	విజయమాల్ - నిజామాబాద్	దుర్గ కళామందిర్ - జగిత్యాల	తార్ 70 - పాల్వంచ
శ్రీదేవి - హన్మకొండ	GHR కాంప్లెక్స్ - కోదాడ	రామా 70 ఎంఎం - వనపర్తి	ఎస్వీడీ - మహబూబ్‌నగర్
శ్రీనివాస - కరీంనగర్	సినిమాస్ - ఆర్మూర్	శివసాయి 70 -	ఎస్వీఎస్ 70 - నల్గొండ
గీతా - నిజామాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్	ఎస్ గెలాక్సీ - ఖమ్మం	మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI VIJAYA FILMS

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి (150/- 100/- 50/-) 11.15,2.30,6.15,9.30	స్వప్న - కాటెదాన్ 2.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ (150-100/-50/-) 3.00pm	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ (150/- 100/-) 11.15,6.15	భుజంగ 70 - జీడిమెట్ల (150/- 100/-)
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00	11.00,2.00,6.00,9.00
తాళ్లూరి 70 - ఇసిఐఎల్ (150/- 75/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 - శంషాబాద్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00
- భైరాబాద్ (235/- 175/- 150/- 50/-) 2.45pm	లక్ష్మి క.మం - అల్వాల్ (150/- 100/- 70/-) 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.20,10.25 తమిళ్: 1.15,7.10	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,11.15,3.00,6.45,10.30 తమిళ్: 7.05pm	సినిపొలిస్ - బాలానగర్ 10.10,12.30,7.30,11.00
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.25,12.50,3.00,7.10,10.25 తమిళ్: 3.50pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,11.15,3.00,6.45,10.30	సినిపొలిస్ - చందానగర్ 10.00,12.30,7.30,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.50,1.20,3.30,7.10,10.50	ఆశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,2.30,3.40,6.15,10.00	సినీటౌన్ - మియాపూర్ 9.50,1.10,7.30,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,12.10,3.50,7.30,11.10 తమిళ్: 7.20pm	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.40,11.20 తమిళ్: 7.05pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.50,1.10,7.30,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 3న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	సినిపొలిస్ - బాలానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిపొలిస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఆశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట

BGM STUDIO RELEASE

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

ఉత్సాహంగా జిల్లా రెజ్లింగ్ ఎంపిక పోటీలు



రెజ్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 30 : కరీంనగర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లాస్థాయి రెజ్లింగ్ ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో బాలికల అండర్-14 అండర్-17, బాల బాలికల అండర్ -19 విభాగంలో ఉమ్మడి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వంద మంది క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారులు కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఉమ్మడి జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 3 నుంచి 5 వరకు మహబూబ్‌నగర్ జిల్లా ధన్వాడలో జరిగే రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య రెజ్లింగ్ పోటీలో పాల్గొననున్నట్లు కరీంనగర్ జిల్లా కళాశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి మధు జాన్సన్ తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి బి.వేణుకుమార్, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, పెద్దపల్లి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.వంశీకృష్ణ, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎ.శంకరయ్య, చిరంజీవి ,పి.శిరీష,నిర్మల, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

దిగువకు విడుదల అవుతున్న శ్రీరాంసాగర్ నీరు



జగిత్యాల, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నుంచి దిగువ గోదావరిలోకి సోమవారం వరద నీరు విడుదల చేశారు. ప్రాజెక్టుకు చెందిన ఆరు వరద గేట్లను ఎత్తి గోదావరి లోకి 18,744 క్యూసెక్కుల నీటిని వదు లుతున్నారు. ఎస్సారెస్పీలోకి 38,604 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు ప్రాజెక్టు నుంచి 38,604 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

అంగన్‌వాడీలు దేశానికి ఆదర్శంగా నిలవాలి

● బతుకమ్మ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు ● మంత్రి సీతక్క



సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

కరీంనగర్ అర్బన్, సెప్టెంబరు 30 : పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తూ విజయం సాధిస్తున్న తెలంగాణ అంగన్‌వాడీలు దేశంలోనే ఆదర్శంగా నిలవాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం కరీంనగర్ లోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో సోమవారం ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధులశాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆమె మాట్లాడారు. మానకొండూరులో నిర్వహిం చిన పోషణ ఆరోగ్య జాతరకు చక్కటి ఆదరణ వచ్చిందని, రాష్ట్రంలోని అన్నిచోట్ల నిర్వహించాలని సూచించారు. కలెక్టర్లు, ఇతర అధికారులు వారం లో రెండు, మూడు రోజులు క్షేత్రస్థాయిలో తప్పని సరిగా పర్యటించాలన్నారు. అమ్మ మాట-అంగన్ వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశిం చారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలు ముందున్నాయని తెలిపారు. అంగన్‌వాడీల్లో అధునాతన సిలబస్ కూడిన విద్యతో పాటు నాణ్యమైన ఆహారం అంది స్తున్నామన్నారు. వృద్ధుల ఆశ్రమాల్లో పనిచేస్తున్న వార్డెన్లు తల్లిలాగా వారిని ఆదరించాలని అన్నారు. పిల్లలు ఆదరించని తల్లిదండ్రులు స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. దివ్యాంగుల పిల్లల పట్ల ఆశ్రమ పాఠశాలల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేద న్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో అమ లు చేసిన అంగన్‌వాడీ కేంద్రాల పెయింటింగ్స్ నూతన ప్రాథమిక విద్యా విధానం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

● ఆదర్శ గ్రామాలుగా తెలంగాణ పల్లెలు

తెలంగాణలోని ప్రతి పల్లె ఆదర్శ గ్రామంగా నిల వాలని ఆ దిశగా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. పంచా యతీ రాజ్ శాఖలో పెండింగ్ బిల్లుల అంశం ముఖ్యమంత్రి దృష్టిలో ఉందని, త్వరలో సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచా యతీ కార్యదర్శి క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయించాలని ఆదేశిం చారు. చెక్ డ్యాం, మట్టి రోడ్లు, కాలువల నిర్మాణం లాంటివి ఉపాధిహామీ పనుల ద్వారా చేయాల న్నారు. రెండో తేదీ నాటికి స్వచ్ఛతాహీ సేవ కార్యక్ర మం ముగుస్తున్నందున బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లు ప్రారంభించాలని తెలిపారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న వారం దరికీ అభి నందన కార్యక్రమం అక్టోబర్ 4, 5 తేదీల్లో హైద రాబాద్‌లో నిర్వహి స్తామన్నారు. ఈ సమావేశంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయ ణ, మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ, డైరెక్టర్ కాంతి వెస్లీ, గ్రామీణభివృద్ధి కమిషనర్ అనిత రామచంద్రన్, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్, పెద్దపల్లి కలెక్టర్ కోయ హర్ష, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కరీంనగర్ అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ పాల్గొన్నారు

డెంగ్యూతో బాలిక మృతి

● హుజూరాబాద్ పట్టణంలో విషాదం
● కుటుంబసభ్యుల రక్తనమూనాను సేకరించిన వైద్యసిబ్బంది



రిషిత (ఫైల్)

హుజూరాబాద్, సెప్టెంబరు 30 : హుజూరాబాద్ పట్టణంలోని విద్యానగర్ లో ఓ బాలిక డెంగ్యూ వ్యాధితో సోమవారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణం లోని విద్యానగర్‌లోని రావుల వెంకటేశ్వర్లు-రజని దంపతుల కుమార్తె రావుల రిషిత (10) ఓ ప్రైవేట్ స్కూల్‌లో 4వతరగతి చదువుతుంది. ఆమెకు వారం రోజులుగా జ్వరం రావడంతో హుజూరాబాద్ ఆస్పత్రిలో చూపించారు. జ్వరం ఏమాత్రం తగ్గకపోవడంతో హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ వ్యాధిగా నిర్ధారణ కావడంతో, రిషిత ఆరోగ్యం అప్పటికే క్షీణించిపోయింది. దీంతో రిషితకు ప్లేట్‌లెట్స్ పూర్తిగా పడిపోవడంతో పరిస్థితి విషమించి మృతి చెందింది. అల్లారు ముద్దుగా పెంచుకున్న రిషిత మృతి చెందడంతో కుటుంబసభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. కాగా ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు, డాక్టర్ జరినా, మెడికల్ ఆఫీసర్ మధు, హెచ్‌ఎస్ పంజాల ప్రతాప్, వైద్య సిబ్బంది కలిసి హుటాహుటిన రిషిత ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో పాటు చుట్టూ పక్కల వారి రక్తనమూనాలను సేకరించారు.

విద్యుదాఘాతంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి తీవ్ర గాయాలు

● ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజు సరిచేస్తుండగా ప్రమాదం
● మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు తరలింపు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 30 : మండలంలోని మీర్జంపేటలో విద్యుదాఘాతంతో విద్యుత్ శాఖ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి తోట రమేష్‌కు తీవ్ర గాయా లయ్యాయి. ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజు సరిచేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మండలంలోని మీర్జంపేటలో రైతుల ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజు పోయి మోటార్లు నడవని విషయం సంబంధిత విద్యుత్ ఉద్యోగికి రైతులు తెలియజేశారు. ఆ విద్యుత్ రెగ్యులర్ ఉద్యోగి కరెంటు డిపార్ట్‌మెంట్‌లో ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న తోట రమేష్‌కు తెలియజేశాడు. రమేష్ సోమవారం ట్రాన్స్‌ఫార్మర్‌కు వచ్చే విద్యుత్ ఎల్‌సీ తీసుకొని ఫ్యూజు వైరు సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కింద పడ్డాడు. రమేష్ చాతిలో, మెడలో, తొడభాగం తీవ్రంగా కాలిపోయింది. రమేష్‌కు తలకు తీవ్ర గాయాలు కాగా ఆ ప్రాంతంలో ఉన్న రైతులు కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స జరిపించి అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆయన కుటుంబ సభ్యులు వరంగల్‌కు తరలించారు. రమేష్ ప్రస్తుతం చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. మండలంలో రెగ్యులర్ ఉద్యోగులు పనిచేయకుండా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతోనే పని చేయిస్తున్నట్టు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చట్టాలపై అవగాహన సదస్సు

భగత్‌నగర్, సెప్టెంబరు 30 : ప్రపంచ బధిరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం, కంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు, వైద్యులు, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తనుకు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

టెండర్‌దారులదే పైచేయి



టెండర్లు నిర్వహిస్తున్న అధికారులు

● తలనీలాల టెండర్ రూ.1.76కోట్లు

మల్యాల, సెప్టెంబరు 30: కొండగట్టు అంజనేయస్వామి దేవస్థానం పరిధిలో తలనీలాలు పోగు చేసుకునేందుకు గాను అధికారులు నిర్వహించిన వేలంలో టెండర్‌దారులదే పైచేయిగా నిలిచినట్లు అయింది. దీంతో తరచూ వాయిదా పడుతూ వస్తున్న టెండర్లలో కాస్తా పెంపుతో ఖరారు చేయనున్నారు. ఇప్పటికే మూడుసార్లు టెండర్లు నిర్వహించగా తగిన వేలం ధర రాకపోవడంతో వాయిదా వేసిన అధికారులు నాలుగోసారి సోమవారం హైదరాబాద్‌లోని దేవాదాయ కమిషనర్ కార్యలయంలో ఈ-టెండర్, సీల్డ్‌టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు. ఇందులో ఆరుగురు టెండర్‌దారులు పాల్గొన్నారు. మార్కెట్‌లో ధరలు లేవనే సాకుతో టెండర్ పెంచకుండా వస్తున్న టెండర్‌దారులు సోమవారం నిర్వహిం చిన వేలంలో ఏడాది కాలపరిమితికి గాను కేవీ ఎస్ ఎంటర్ ప్రైజెస్ రూ.1.76కోట్లు హెచ్చు పాట పలికింది. దీంతో ఖరారు చేయ డానికి గాను అనుమతికోసం కమిషనర్‌కు నివేదించినట్లు ఈవో రామకృష్ణా రావు తెలిపారు. ఏడాది కాలపరిమితికి గాను గతంలో రూ.3 కోట్లకు పైగా పలుకగా ప్రస్తుతం రూ.1.76 హెచ్చు పాట వచ్చింది. ఈ కార్యక్రమం లో ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు చంద్రశేఖర్, సునీల్ ఆలయ సిబ్బంది ఉమా మహేశ్వర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా అయిలయ్య

శంకరపట్నం, సెప్టెబరు 30: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన చల్ల అయిలయ్య రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైనట్లు తెలి పారు. ఈ సందర్భంగా సోమవారం రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశం హైద్రాబాద్‌లోని ఘట్‌కేసర్‌లో రాష్ట్ర అధ్యక్షు డు గణపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కమిటీలు రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ జాయింట్ సెక్రటరీగా చల్ల అయిలయ్యను ఏకగ్రీవంగా ఎన్నకున్నట్లు తెలిపారు.

ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఆర్‌ఐ మోడెం సురేష్

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 30 : ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలను నిర్వహించినట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్ తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రం లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా స్థాయి మహిళలు, పురుషుల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు అక్టోబరు 9 నుంచి 11వరకు రంగారెడ్డిలో నిర్వహించనున్న 53వ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ ఎంపిక పోటీలను డీవైఎస్‌వో శ్రీనివాస్, ఆర్‌ఐ మోడెం సురేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి నమిలికొండ ప్రభాకర్, కోచ్ మూల వెంకటేష్, దాసరి మల్లేశ్, పెద్దపల్లి సురేందర్, సిరిసిల్ల కృష్ణహరి, పీడీ, పీఈటీలు రాజు, తిరుమలేశ్, విజయ్, సూర్య అమర్‌సాయి, శివాజీ పాల్గొన్నారు.

ధర్మపురి నృసింహుడి సన్నిధిలో రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్ పూజలు



ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్ రమేష్‌కు స్వామి శేష వస్త్రం కప్పి సత్కరిస్తున్న ఆలయ ఈవో శ్రీనివాస్

ధర్మపురి, సెప్టెంబరు 30 : ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్ చిదుర రమేష్ కుటుంబ సమేతంగా సోమవారం సందర్శించారు. వేదపండితులు, అర్చకులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అర్చకులు ఆయనను ఆశీర్వదించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ వారికి స్వామి శేషవస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం బహూకరించి సత్కరించారు. వారి వెంట ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి పట్టివేత

● 5కిలోల గంజాయి స్వాధీనం
● గోదావరిఖని ఏసీపీ మడక రమేష్ వెల్లడి



అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ రమేష్

కోల్‌సిటీ, సెప్టెంబరు 30 : హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న గోదావరిఖనికి చెందిన తాండ్ర అవినాష్ (30)అనే వ్యక్తిని సోమవారం పట్టుకున్నట్టు ఏసీపీ మడక రమేష్ తెలిపారు. సోమవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన అరెస్టు వివరాలను వెల్లడించారు. తాండ్ర అవినాష్ ఈ ఏడాది ఏప్రిల్‌లో గోదావరిఖని అడ్డగుంటపల్లిలో జరిగిన గంజాయి అమ్మకాల కేసులో నిందితుడన్నారు. ఆ కేసులో బీరవేని అభిలాష్ అలియాస్ చంటి, అన్వర్, రాహుల్ నిందితులన్నారు. తాండ్ర అవినాష్ పోలీసులకు పట్టుబడకుండా పరారయ్యాడని, అప్పటినుంచి హైదరాబాద్‌లో ఫోన్‌నంబర్లు, అడ్రస్‌లు మార్చుతూ తప్పించుకు తిరుగుతున్నాడన్నారు. క్యాబ్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, గంజాయి వ్యసనానికి బానిసైన అవినాష్ ఒడిస్సాకు వెళ్లి గంజాయి తీసుకువచ్చి హైదరాబాద్‌లో అమ్మకాలు సాగించేవాడన్నారు. ఈనెల 22న గంజాయి విక్రయాల్లో పాత నేరస్థుడైన అన్వర్‌తో కలిసి ఒడిస్సాకు వెళ్లాడని, అక్కడ కిలో రూ.4500చొప్పున 5.5కిలోల గంజాయి కొనుగోలు చేశారన్నారు. కొన్నిరోజులు హైదరాబాద్‌లో విక్రయాలు జరిపారని, అక్కడ పోలీస్ నిఘా ఎక్కువగా ఉండడంతో మహారాష్ట్రలో విక్రయాలు సాగించేందుకు గోదావరిఖని గుండా బైక్‌పై వెళుతుండగా స్థానిక బస్టాండ్ వద్ద సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది పట్టుకున్నారన్నారు. అతని వద్ద నుంచి 5.2కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దందాలో భాగస్వాములుగా ఉన్న అన్వర్‌తో పాటు మరికొందరు పరా రీలో ఉన్నారని ఏసీపీ తెలిపారు. కాగా గోదావరిఖని గంజాయి రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం తోనే గంజాయిని అరికట్టవచ్చునన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై నిరంతర నిఘా పెడుతున్నామన్నారు. గంజాయి సేవించే వారి విషయంలో వారి తల్లిదండ్రులు గోప్యత పాటిస్తున్నారని, దీనివల్ల ఈ మహమ్మారి మరింత పెరుగుతుందన్నారు. గంజాయికి బానిసైన వారిని బాధితులుగానే చూస్తామని, వారిని ఆ కూపం నుంచి బయటకు తీసుకురా వాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇప్పటి వరకు 13 మంది గంజాయి సరఫరా చేసే వారిని పట్టుకున్నామని, టుటౌన్‌లో 10మందిపై షీట్లు తెరిచామన్నారు. గంజాయిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బంది తీట్ల శ్రీనివాస్, వెంకటేష్, రమేష్, హేమ సుందర్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, భూమయ్యలకు ఏసీపీ రమేష్, సీఐ ఇంద్రసేనారెడ్డిలు రివార్డులు అందజేశారు.

క్రైం కార్నర్

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ధర్మపురి, సెప్టెంబరు 30: ధర్మపురి మండలంలోని రాయపట్నం గోదావరి నదిలో గల్లంతైన యువకుడు రాగుల పవన్‌కుమార్ మృతదేహం సోమవారం లభించింది. కరీంనగర్‌లోని శ్రీనగర్‌కాలనీకి చెందిన పవన్‌కుమార్(19) తన మిత్రులతో కలిసి రాయపట్నం గోదావరి నదికి స్నానం కోసం వచ్చాడు. నది నీటిలో స్నానం చేస్తుండగా ఈత రాక నీటిలో కొట్టుకుపోయి గల్లంతు అయ్యాడు. జాలర్లు గాలింపు చర్యలు చేపట్టడంతో సాయంత్రం వేళలో పవన్‌కుమార్ మృతదేహం లభించింది. మృతుడి తండ్రి రాగుల రాజు ఫిర్యాదు మేరకు శవ పంచనామ నిర్వహించారు. పోస్టుమార్టం కోసం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి పంపించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగుల మహేష్ తెలిపారు.

విద్యార్థినికి విద్యుదాఘాతం

గంగాధర, సెప్టెంబరు 30 : మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని విద్యుగాఘాతానికి గురైన సంఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఆరో తరగతి విద్యార్థిని బాత్ రూంకు ఆదివారం వెళ్లగా విద్యుత్ లైటు కోసం ఏర్పాటు చేసిన వైర్లు ప్రమాదవశాత్తు తాకాయి. దీంతో విద్యుదాఘాతానికి గురైన విద్యార్థినిని వెంటనే పాఠశాల సిబ్బంది వైద్యం చేయించగా ఎలాంటి ప్రమాదం లేదని తెలిసింది. ఆదివారం ఉదయం 11 గంటలకు జరిగిన ఘటనను పాఠశాల సిబ్బంది సోమవారం మధ్యాహ్నం తల్లిదండ్రులకు తెలపడంతో వారు పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినా ఎందుకు చెప్పలేదని పాఠశాల సిబ్బందిపై విద్యార్థిని తల్లిదండ్రులు సోమవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల గోడలు అసంపూర్తిగా ఉండి ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు పట్టించుకుని విద్యార్థులకు రక్షణ కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

కోడి పందాల నిర్వాహకుల అరెస్టు

కోరుట్ల రూరల్, సెప్టెంబరు 30 : మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో కోడిపందాల స్థావరాలపై సోమవారం ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ దాడులు నిర్వహించారు. కోరుట్ల సీఐ సురేష్ బాబు ఆదేశాలతో గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలో కోడి పందాలు ఆడుతున్నట్లు అందిన పక్కా సమాచారం మేరకు ఎస్ఐ దాడులు నిర్వహించారు. కోడి పందాలు ఆడే వారితో పాటు నిర్వాహకులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. 5పందెకోళ్ల స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు. వారి వద్ద రూ. 10,500 స్వాధీనం చేసుకుని 5 కోళ్లతో పాటు నగదును కోర్టులో డిపాజిట్ చేసినట్లు ఎస్ఐ వివరించారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

పాలకుర్తి, సెప్టెంబర్ 30 : మండలం పరిధిలోని బసంత్‌నగర్ స్టాఫ్ కాలనీలో ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బసంత్‌నగర్ ఎస్ఐ ఆర్ స్వామి తెలిపిన వివరాలు ప్రకారం.. చిట్టిమల్ల చైతన్య(40) అనే గృహిణి కొంత కాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతోంది. ఆసుపత్రిలో చూపించుకున్నా తగ్గకపోవడంతో మనస్థాపం చెంది ఆదివారం రాత్రి గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలి తల్లి మామిడాల సరోజన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలు భర్త కేశోరాం సిమెంటు కంపెనీలో జూనియర్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు.

కుక్కదాడిలో చిన్నారికి గాయాలు



గాయపడ్డ చిన్నారి

రుద్రంగి, సెప్టెంబరు 30 : రుద్రంగి మండలం దెడవాత్ తండాలో సోమవారం కుక్కల దాడిలో ఓ చిన్నారికి గాయాలయ్యాయి. మూడోతరగతి చదువు తున్న గుగులోత్ దివ్య అనే చిన్నారి ఉదయం ఇంటి వద్ద అన్నం తింటుండగా కుక్క దాడి చేసింది. దీంతో చేతులకు గాయాలయ్యాయి. చికిత్స కోసం చందుర్తి ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

బస్సు ఢీకొని వృద్ధుడికి గాయాలు

బోయినపల్లి, సెప్టెంబరు 30: బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లిలో సోమవారం సిరిసిల్ల నాన్ స్టాప్ బస్సు ఢీకొన్న ఘటనలో వృద్ధుడికి గాయాలయ్యాయి. గ్రామస్థుల వివరాల ప్రకారం... వెంకట్రావుపల్లికి చెందిన రగటి ఎల్లయ్య అనే వృద్ధుడు రోడ్డు దాటుతుండగా బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎల్లయ్యకు గాయాలవగా స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 30: ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ శివారులోని కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. మండలంలోని వెంకటాపూర్‌కు చెందిన పర్శరాములు తన ట్రాలీతో వెంకటాపూర్‌నుంచి సిరిసిల్ల వైపునకు వెళ్తున్నాడు. సిరిసిల్ల నుంచి ఎల్లారెడ్డిపేట వైపునకు ప్రయాణికులతో వస్తున్న యాదయ్య ఆటోను ఢీకొట్టాడు. ఈ క్రమంలో ట్రాలీ ఆటో అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకుపోయింది. వెనుక నుంచి సైకిల్‌పై వస్తున్న చందు, సంతోష్‌తోపాటు ట్రాలీ ఆటోలో ఉన్న పర్శరాములు, బాలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 30 : కరీంనగర్‌లోని మంచిర్యాల చౌరస్తా ప్రాంతంలో ఒక బార్ వెనుక వైపు గేట్ వద్ద 35-40 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తుతెలియని వ్యక్తి మృతిచెంది ఉన్నాడని మూడో థాణా సీఐ జాన్‌రెడ్డి తెలిపారు. కొద్ది రోజుల నుంచి మృతుడు స్థానికంగా భిక్షాటన చేస్తుండే వాడని తెలిపారు. మెరూన్ కలర్ షర్ట్, నలుపు రంగు నైట్ ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతుడిని గుర్తించినవారు వెంటనే మూడో థాణా పోలీసులు లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలని సీఐ కోరారు. మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చ్యురీ గదిలో భద్రపరిచినట్లు తెలిపారు.

డీఎస్సీ ఫలితాల్లో హన్మాజిపేటవాసికి మొదటి ర్యాంకు



కోడం చంద్రశేఖర్

వేములవాడ రూరల్, సెప్టెంబరు 30: డీఎస్సీ ఫలితాల్లో వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట గ్రామానికి చెందిన కోడం చంద్రశేఖర్ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ సబ్జెక్టులో డీఎస్సీ పరీక్ష రాసిన చంద్రశేఖర్ 77.03 మార్కులు సాధించాడు. రెండు నెలల క్రితమే గురుకుల పాఠశాలలో టీజీటీగా ఉద్యోగం సాధించాడు. చంద్రశేఖర్ తల్లి కమల, తండ్రి నారాయణ చేనేత కార్మికులు. రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన చంద్రశేఖర్‌ను గ్రామస్థులు, నాయకులు అభినందించారు.

క్రీడా ప్రాంగణం పనులకు భూమి పూజ

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 30: సిరిసిల్ల పట్టణం 15వ వార్డు అంబేడ్కర్ నగర్‌లో తెలంగాణ క్రీడా ప్రాంగణం నిర్మాణ పనుల కోసం మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి సోమవారం భూమి పూజ చేశారు. మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ ఆలీ బేగ్, వార్డు కౌన్సిలర్లు విజయనిర్మల, శైలు, భూక్య రెడ్యానాయక్, ఏఎంసీ డైరెక్టర్ నర్సయ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు తీరిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల దారి సమస్య

ఇల్లంతకుంట, సెప్టెంబరు 30: మండల కేంద్రంలోని డబుల్‌బెడ్‌రూం ఇళ్ల దారి సమస్య ఎట్టకేలకు తీరింది. గత ప్రభుత్వం రెండేళ్ల క్రితం డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించింది. లబ్ధిదారులను ఎంపిక చేసినా రోడ్డులేకపోవడంతో పంపిణీ చేపట్టలేదు. సమస్యను స్థానిక నాయకులు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే చొరవ తీసుకోవడంతో రోడ్డు ఇవ్వడానికి రైతులు అంగీకరించారు. సోమవారం తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీడీవోఓ శశికళ, వీఆర్వో సింగారెడ్డి రోడ్డుకు హద్దులు నిర్ణయించారు. నాయకులు కూనబోయిన బాలరాజు, మామిడి రాజు, చిట్టి ప్రదీప్‌రెడ్డి, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో సన్మానం

ఇల్లంతకుంట, సెప్టెంబరు 30: శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో మండలంలోని ముస్కానిపేటకు చెందిన తునికి తిరుపతిని సన్మానించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లాలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 139వ జాతీయస్థాయి కవిసమ్మేళనం నిర్వహించారు. తిరుపతి ఉత్తమ ప్రదర్శన కనబర్చారు. మండలకేంద్రంలోని వాణీనికేతన్ హైస్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తిరుపతిని ప్రిన్సిపాల్ తూముకుంట శ్రీనిధి ఉపాధ్యాయులు అభినందించారు.

నకిలీ డాక్యుమెంట్‌లతో ప్రభుత్వ భూమి కబ్జా

గంభీరావుపేట, సెప్టెంబరు 30: గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటలో కొందరు నకిలీ డాక్యుమెంట్‌లు సృష్టించి, ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని మల్లారెడ్డిపేట గ్రామస్థులు కోరారు. సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌కు ఫిర్యాదు చేశారు. కబ్జా చేసిన భూమిలో దర్జాగా ప్లాటింగ్ చేశారని, అక్రమ కబ్జా వెనుక కొందరు అధికారులు, కొందరు ప్రజా ప్రతినిధుల పాత్ర ఉందని ఆరోపించారు. క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టాలని, ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరారు.

అడవి పందుల దాడిలో వరి ధ్వంసం

గంభీరావుపేట, సెప్టెంబరు 30 : గంభీరావుపేట మండలం గోరంటాల సమీపంలో హన్‌మాన్ దేవాలయం వద్ద వరిని అడవి పందులు ధ్వంసం చేశాయి. పంట నేల మట్టం కావడంతో రైతులు లబోదిబో మంటున్నారు. ఆదివారం రాత్రి బండ రాజయ్య, బందెల ఎల్లయ్య, రాగుల అంజిరెడ్డి అనే రైతుల పంటను అడవి పందులు ధ్వంసం చేశాయి. పంట పనికి రాకుండా పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

నేత కార్మికుల కోసం బతుకమ్మ చీరలు

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 30 : నేత కార్మికులను బతికించుకోవడం కోసం సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ బతుకమ్మ చీరలను తీసుకొచ్చారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తొమ్మిదన్నర సంవత్సరాల కాలంలో సిరిసిల్లలో కార్మికుల ఆకలి చావులు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలు కాలయాపన చేయడంతో సిరిసిల్లలో దాదాపు 8 మంది కార్మికులు ఆకలి చావులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మ్యాన రవి, కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్లు దార్ల సందీప్, బత్తుల రమేష్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్, నాయకుడు గడ్డం భాస్కర్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 30: రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండలాల్లో సాగు చేసిన రైతుల వరి పంట కోత దశకు చేరుకుందన్నారు. సన్నాలకు సర్కారు రూ.500 బోనస్ చెల్లించనుందన్నారు.

కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ఆదిల్

వేములవాడ రూరల్, సెప్టెంబరు 27: కాంగ్రెస్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా సయ్యద్ ఆదిల్ పాషా నియామకమయ్యాడు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం నియామక పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ సాహెబ్, పార్టీ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపాడు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

బోయినపల్లి, సెప్టెంబరు 30: ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అందజేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక పురోగతి సాధించాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్, బోయినపల్లి సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్ అన్నారు. బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో సోమవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు. తహసీల్దార్ పుష్పలత, ఏవో ప్రణీత మాజీ ఎంపీటీసీ ఉపేందర్, మాజీ సర్పంచ్ అక్కనపల్లి జ్యోతి కరుణాకర్, పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

చందుర్తి,సెప్టెంబరు 30: ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు అల్లాడి రమేష్ అన్నారు. తప్పుడు హామీలతో అన్నదాతలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం తీరుపై సోమవారం హైదరాబాదులో బీజేపీ ప్రజా ప్రతినిధులు చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతు రుణమాఫీ, రైతు భరోసా పూర్తి చేయలేదన్నారు.

పాఠశాలను పరిశీలించిన ఎంఈవో

చందుర్తి, సెప్టెంబర్ 30: మండలంలోని నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో వినయ్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్. జలంధర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

చందుర్తి సెప్టెంబరు 30:చందుర్తి మండలం లింగంపేటలో భర్త కాపురానికి తీసుకెళ్లడం లేదని మనస్తాపం చెందిన భార్య సోమవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. లింగంపేటకు చెందిన కర్ల గంగ అలియాస్ కీర్తిషా (21)కు వేములవాడ అర్బన్ మండలం చింతల్‌ఠాణ ఆర్ అండ్ కాలనీకి చెందిన గంగు దేవరాజుతో గతేడాది వివాహమైంది. కొద్ది నెలల నుంచి భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో గంగ తల్లిగారి ఇంటి వద్ద ఉంటోంది. పలుమార్లు పంచాయితీ కూడా నిర్వహించారు. భర్త కాపురానికి తీసుకెళ్లకపోవడంతో తన కూతురు ఇంట్లో చున్నితో ఉరేసుకుందని మృతురాలి తల్లి మంజుల ఫిర్యాదులో పేర్కొంది. మరోవైపు గంగ తన మృతికి ఎవరూ కారణం కాదంటూ లేఖ రాసి మృతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘటనపై తల్లి మంజుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ బాపు తెలిపారు.

కందికట్కూర్‌లో చోరీ

ఇల్లంతకుంట, సెప్టెంబరు 30: మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన నార్ల శ్రీనివాస్ అనే దివ్యాంగుడి ఇంట్లో చోరీ జరిగింది. శ్రీనివాస్ ఆదివారం రాత్రి ఇంట్లో పడుకొని ఉండగా దొంగలు ఇంట్లోకి వచ్చి రూ.80 వేల నగదును ఎత్తుకెళ్లారు. డాగ్‌స్క్వాడ్, ఫింగర్‌ప్రింట్ ద్వారా పోలీసులు వివరాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

సిరిసిల్ల కలెక్టరేట్, సెప్టెంబరు 30: ప్రజావాణికి వచ్చే దరఖాస్తుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అర్జీలు స్వీకరించారు. ఈ ప్రజావాణిలో 102 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలపై క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టాలని, త్వరితగితన పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీ దారులకు లిఖిత పూర్వకంగా సమాచారం ఇవ్వాలన్నారు. అధికారులు పాల్గొన్నారు.

- అనారోగ్యంతో బాధపడుతున్న తనకు పింఛన్ ఇప్పించాలని ముస్తాబాద్ మండలం అవునూరుకు చెందిన బత్తుల నరేష్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశాడు. క్యాన్సర్ కారణంగా కాలు తీసేశారని, దీంతో మంచానికేపరిమితమయ్యానని వాపోయాడు. తనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, వారి పోణకు జీవనధారం లేదని పేర్కొన్నాడు. తనకు కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నాడు.
- తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన తన భర్త బోడపట్ల కొమురయ్య 2022లో చనిపోయాడని అయనకు వచ్చే పింఛన్ బంద్ చేశారని బోడుపట్ల ఎల్లవ్వ కలెక్టర్ సందీప్ కుమార్‌ఝాకు వినతి పత్రం అందజేసింది. పోషణ భారంగా మారిందని తన భర్త పింఛన్‌ను అందించి ఆదుకోవాలని వేడుకుంది.
- మాజీ సైనికుల కోట కింద పెట్రోల్ బంక్‌ను పొందిన చొప్పంది రాజేష్ ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లో పెట్రోల్ బంక్‌ను నిర్వహిస్తున్నాడని, మాజీ సైనికుల కోట కింద రెండోసారి రాజేష్‌కు రేషన్ దుకాణాన్ని కేటాయించారని మాజీ సైనికుడు తుంగ పవన్‌కుమార్ పేర్కొన్నాడు. అది రద్దు చేసి మిగతా మాజీ సైనికులకు అందించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌ను వినతి పత్రాన్ని అందించారు.

న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

వేములవాడ, సెప్టెంబరు 30 : న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం డిమాండ్ చేశారు. సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం, టెన్యూర్ పీపీ నియామకం, 41(ఎ) సీఆర్పీసీ, 35 బీఎన్ఎస్ఎస్, సీఆర్పీసీ అమెండ్మెంట్ తదితర అంశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, కేశన్నగారి గోపికృష్ణ, కిషోర్ రావు, రేగుల దేవేందర్, నక్క దివాకర్, జంగం అంజయ్య, పర్లపెల్లి అంజయ్య, గడ్డం సత్యనారాయణరెడ్డి, సంటి సుజీవన్, పారువెల్ల శ్రీనివాస్, పంపరి శంకరయ్య, నేదూరి అభిలాష్, జెట్టి శేఖర్, గుజ్జే మనోహర్, రేగుల రాజ్ కుమార్, బొజ్జ నరేష్, మారుమొకం అనిల్ కుమార్, కనికరపు శ్రీనివాస్, దొబ్బల ప్రవీణ్, మహేష్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, నయీమా నాసారి ఉన్నారు.

లడ్డూ తయారీపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి



ధర్నా చేస్తున్న విశ్వహిందూ పరిషత్ నాయకులు

సిరిసిల్ల కలెక్టరేట్, సెప్టెంబరు 30: తిరుమల తిరుపతి దేవాలయంలో తయారు చేసే లడ్డూ ప్రసాదం తయారీపై ఆంధ్రప్రదేశ్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చేపూరి అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట తిరుపతి లడ్డూ తయారీతోపాటు, కల్తీ నెయ్యి కొనుగోలు చేసినవారితోపాటు సరఫరా చేసిన వారిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి న్యాయం చేయాలంటూ ధర్నా చేశారు. కలెక్టరేట్ ఏవో రాంరెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ దీనిపై అక్కడి ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. పట్టణ అధ్యక్షుడు గుంటుకు పురుషొత్తం, నాయకులు ధనుంజయ్, రాములుగౌడ్, కిషోర్, శ్రీనివాస్, రవి, అశోక్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపీ, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి



తంగళ్లపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

తంగళ్లపల్లి, సెప్టెంబరు 30: వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని, నోరు అదుపులో పెట్టుకోవాలని జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. సోమవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో బీఆర్ఎస్ నాయకుల విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రజల్లో ఉండే నాయకుడు కేటీఆర్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో లేకముందు కనిపించని కేకే మహేందర్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కనబడుతున్నారన్నారు. ఏ హోదాలో అధికార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ప్రశ్నించారు. కేకే మహేందర్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు కాదన్నారు. బీఆర్ఎస్ నాయకుడు బొల్లి రామ్మోహన్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కొయ్యడ రమేష్, బొద్దు శ్రీధర్, సిలివేరి చిరంజీవి, గుండు ప్రేమ్ కుమార్, నర్మేట బాబు, బండి జగన్, జంగపల్లి చంద్రశేఖర్, శ్రీకాంత్‌రావు, నవీన్‌రెడ్డి, కొమురయ్య అనిల్ గౌడ్, కృష్ణ, రమేష్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజన్న క్షేత్రంలో భక్తుల సందడి



ఆలయ ఆవరణలో భక్తులు

వేములవాడ కల్చరల్, సెప్టెంబరు 30: వేములవాడ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో భక్తుల సందడి నెలకొంది. రాజన్నకు ఇష్టమైన సోమవారం భక్తులు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించిన భక్తులు ఆలయ ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. ధర్మదర్శనం, శీఘ్రదర్శనం, బ్రేక్‌దర్శనం క్యూలైన్‌ల ద్వారా భక్తులు ఆలయంలోకి చేరుకుని పార్వతిపరమేశ్వరులను దర్శించుకుని తరించారు. అనంతరం అనుబంధ ఆలయాల్లో కుంకుమ పూజలో పాల్గొన్నారు. బద్దిపోచమ్మ ఆలయంలో అమ్మవారికి ఒడిబియ్యం పోసి పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు.

డ్రైవర్‌ను శిక్షించాలి

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 30: ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రైవేటు పాఠశాల డ్రైవర్, యాజమాన్యం నిర్లక్ష్యం విద్యార్థిని బలిగొందని, ప్రభుత్వం, అధికారుల స్పందించి నిర్లక్ష్యం వహించిన బస్సు డ్రైవర్‌ను శిక్షించాలని, పాఠశాల అనుమతులను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం సిరిసిల్ల పట్టణం బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. జిల్లాలో వందల సంఖ్య లో పాఠశాలల బస్సులు నిబంధనలను పాటించడం లేదని, గతంలో విద్యా రవాణా శాఖల దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. నిత్యం ఒక్కో బస్సులో వందల సంఖ్యలో విద్యార్థులను తీసుకెళ్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యం, రవాణా అధికారుల నిర్లక్ష్యం ముస్తాబాద్‌లో విద్యార్థి నిండు ప్రాణం తీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్థలాన్ని విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

కోనరావుపేట, సెప్టెంబరు 30: కోనరావుపేట మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం కొనుగోలు చేసిన మూడెకరాల భూమిని అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోనరావుపేట గ్రామస్థులు, రైతులు కోరారు. తహసీల్దార్ విజయప్రకాశ్‌రావుకు సోమవారం ఫిర్యాదు చేశారు. 368 సర్వే నంబర్‌లో మూడెకరాలు కొనుగోలు చేసి గ్రామ సమైక్య ఆధ్వర్యంలో ఉంచినట్లు చెప్పారు.

హమాలీ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

సిరిసిల్ల కలెక్టరేట్, సెప్టెంబరు 30: హమాలీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంతోపాటు వెల్ఫేర్‌బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌ను వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ హమాలీ కార్మికుల కూలీ రేట్లు క్వింటాల్‌కు రూ.60కి పెంచాలని కోరారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సావనపెల్లి రాములు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గణేష్ పాల్గొన్నారు.

రేషన్ దుకాణాన్ని స్థానికులకు కేటాయించాలి

సిరిసిల్ల రూరల్, సెప్టెంబరు 30 : సిరిసిల్ల అర్బన్ పరిధిలోని ముష్టిపల్లి రాజీవ్ నగర్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న రేషన్‌దుకాణాన్ని స్థానికులకు కేటాయించాలని గ్రామస్థులు సోమవారం రేషన్ దుకాణం ఎదుట ఆందోళన చేపట్టారు. సిరిసిల్ల మండలంగా ఉన్న సమయంలో ముష్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోనే రాజీవ్‌నగర్ కూడా ఉండేదని ఈ రెండు గ్రామాలకు రెండు రేషన్ దుకాణాలను అప్పటి అధికారులు ఏర్పాటు చేశారు. రెండో దుకాణానికి ఇటీవల రెవెన్యూ అధికారులు రాత పరీక్ష నిర్వహించారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన వారికి ఈ రేషన్ దుకాణాన్ని కేటాయించడంతో అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేశారు. స్పందన లేకుండా పోవడంతో ఆగ్రహించిన రాజీవ్‌నగర్ 24 వవార్డు కౌన్సిలర్ బుర్రలక్ష్మీ శంకరయ్య, 10వవార్డు కౌన్సిలర్ బోల్గం నాగరాజుగౌడ్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు బాలయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.

సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

సిరిసిల్ల కలెక్టరేట్, సెప్టెంబరు 30: అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీ చేయాలన్నారు. డ్రాలో డబల్ బెడ్ రూం ఇళ్లురాని వాళ్లకు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి డబ్బులు ఇవ్వాలని కోరారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ, ఎగమంటి ఎల్లారెడ్డి, సూరం పద్మ, అన్నల్దాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్, సావనపెల్లి రాములు, బెజిగం సురేష్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

గంభీరావుపేట, సెప్టెంబరు 30 : గంభీరావుపేట తహసీల్దార్‌పై సముద్రాలింగాపూర్‌కు చెందిన రాజశేఖర్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తన తల్లిదండ్రులకు చెందిన 34 గుంటల భూమి తనకు రావాల్సి ఉండగా తహసీల్దార్ ఇతరుల పేరిట పట్టా చేశారని ఫిర్యాదులో ఆరోపించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

సిరిసిల్ల రూరల్, సెప్టెంబరు 30 : సిరిసిల్ల పట్టణ శివనగర్‌లోని కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న తాడూరి సంపత్‌కుమార్‌ను సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర కృష్ణప్రసాద్, బోయన్నగారి నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

ఎంఈవోకు సన్మానం

ఇల్లంతకుంట, సెప్టెంబరు 30: మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన చెప్యాల శ్రీనివాస్ గౌడ్‌ను సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు సన్మానించారు. కార్యక్రమంలో రేణుక, మల్లేశం, నరసయ్య,హేమావతి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

గంభీరావుపేట: ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించిన సంటి గంగారాంపే డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎర్ర సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి సుందరగిరి పీలా కుమార్, జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

సిరిసిల్ల రూరల్, సెప్టెంబరు 30: ముస్తాబాద్ మండల కేంద్రంలోని మహర్షి ప్రైవేటు పాఠశాల బస్సు టైర్ కింద పడిచనిపోయిన చిన్నారి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి నాగరాజు డిమాండ్ చేశారు. సిరిసిల్లలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి, జిల్లా విద్యాధికారుల నిర్లక్ష్యంతోనే మనోజ్ఞ అనే చిన్నారి చనిపోయిందని ఆరోపించారు. మహర్షి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు.

రైతు భరోసా అందించాలి

చందుర్తి, సెప్టెంబరు 30: రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని మండల రైతు సంఘం అధ్యక్షుడు చిలుక పెంటయ్య అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణిలో సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎకరాకు రూ.15 వేలు రైతు భరోసా అందివ్వాలని, రుణమాఫీ కూడా పూర్తి స్థాయిలో అందివాలని అన్నారు. రైతులు ఏరెడ్డి రాజిరెడ్డి, మార్త గంగాధర్, లక్కర్సు రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

రైతన్నకు బాసటగా ప్రజా ప్రభుత్వం



కోనరావుపేటలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట, సెప్టెంబరు 30 : రైతన్నకు బాసటగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోనరావుపేట, కొలనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల వడ్లకు రూ.500 బోనస్ ప్రకటిస్తుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ భూసార పరీక్షలు నిర్వహించాలని, వాటికి అనుగుణంగా వంగడాలను అందించాలని పేర్కొన్నారు. రైతులు ఆధునాతన సాంకేతిక పద్ధతుల్లో వ్యవసాయం చేసే విధంగా కృషి చేయాలన్నారు. రైతన్నలకు ప్రజా ప్రభుత్వం పంట బీమా సౌకర్యాన్ని కల్పిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వడగళ్లతో నష్టపోయిన రైతులను ఆదుకునే నాథుడే లేడని ప్రజా ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు పరిహారం అందించామని పేర్కొన్నారు. వడ్ల కొనుగోలు సమయాల్లో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తుందని, సహకార సంఘాలు వాణిజ్య బ్యాంకులకు దీటుగా వాటితో పోటీపడుతూ రుణాలు మంజూరు చేస్తున్నాయని అన్నారు. రైతులకు పైచేయు ఉండడానికి సహకార సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. మన ప్రాంతంలో సెస్ కూడా సహకార రంగంలో ఉందని గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులు పండించిన పంటలను సగర్వంగా అమ్ముకునేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించారని, మహిళలకు ఐకెపి సెంటర్లు, రైతులకు ఉపయోగపడేలా జలయజ్ఞంతో సాగునీరు అందించారని తెలిపారు. దేశ చరిత్రలోనే ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రైతులందరికీ ఏక కాలంలో రుణమాఫీ చేశామన్నారు. కొనుగోలు కేంద్రాల సమయంలో గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడాను రైతులు గమనించారని తెలిపారు. కోనరావుపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళను కోటీశ్వరులుగా చేసే లక్ష్యంతో ముందుకు పోతున్నారని తెలిపారు. ఏటా 20 వేల కోట్లు వెచ్చించి బ్యాంకు ద్వారా వారి జీవనోపాధిని పెంపొందించే కార్యక్రమాన్ని చేపడుతు మహిళా సాధికారికత లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. గతంలో మహిళలను లక్షాధికారులు చేయడం లక్ష్యంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళలకు పావలా వడ్డీకి రుణాలు మంజూరు, తదుపరి వడ్డీలేని రుణాలను మంజూరు చేశారని గుర్తు చేశారు. జిల్లాలో మహిళలకు 600 కోట్ల బ్యాంకు రుణాలు ఇప్పిస్తున్నామని, మహిళలకు ఉపాధి కోసం 125 రకాల ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. ప్యాక్స్ చైర్మన్లు బండ నర్సయ్య, రామ్మోహన్ రావు, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అనుపాటి భూమిరెడ్డి, కాశవేని మహేష్, అధికారులు తహసిల్దార్ విజయప్రకాశ్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్ మూర్తి తో పాటు సింగిల్ విండో పాలకవర్గం, రైతులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్: సింగిల్ విండో పరిధిలో రుణాలు తీసుకున్నరైతులందరు సకాలంలో చెల్లించాలని, విండో అభివృద్ధికి తోడ్పాటును అందించాలని చైర్మన్ జీలకిషన్‌యాదవ్ కోరారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్ సింగిల్ విండో మహాసభను సోమవారం చైర్మన్ అధ్యక్షతన కార్యాలయం ఎదుట ఏర్పాటు చేశారు. 2022- 23 సంవత్సరానికి ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. వైస్ చైర్మన్ బెజ్జారపు నారాయణగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షేక్ అలీ, డైరెక్టర్‌లు ఎరవెల్లి వెంకటరమణారావు, మంగకిరణ్‌కుమార్, సలేంద్రి బాలరాజుయాదవ్, బడుగు లక్ష్మీ, భూక్య కిషన్‌నాయక్, తాళ్లపల్లి భాస్కర్‌గౌడ్, ల్యాగల భాగయ్య, ఆదిపల్లిలక్ష్మీ, మూష్కంలీలా, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు ఉలిసే తిరుపతి, మాజీ సర్పంచ్ ర్యాకం రమేష్, గండ్ర రమేష్‌రావు, జెట్టిదేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: రైతుల అభివృద్ధే లక్ష్యంగా సహకార సంఘం పని చేస్తోందని అధ్యక్షుడు అన్నాడి అనంతరెడ్డి అన్నారు. మండలంలోని గాలిపెల్లి సంఘం కార్యాలయ ఆవరణలో సోమవారం మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని, స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు ఇస్తున్నామని తెలిపారు. వైస్‌చైర్మన్ సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కేడీసీసీబీ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, సీఈవో మల్లేశం, సూపర్‌వైజర్ శంకర్, డైరెక్టర్లు గడ్డమీది నాగలక్ష్మి, మద్కుడి రవి, నారాయణరెడ్డి, బట్టు శాంత, వెంకటరమణారెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట : అన్నదాతల ఆర్థికావృద్ధికి సహకార సంఘం కృషి చేస్తోందని ప్యాక్స్ చైర్మన్ సుధీర్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సోమవారం మహాజన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌రావు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సంఘం నిరంతరం పని చేస్తోందన్నారు. ఏఎంసీ డైరెక్టర్‌గా నియమితులైన నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. వైస్ చైర్మన్ కృష్ణమూర్తి, డైరెక్టర్లు సత్తిరెడ్డి, లక్ష్మణ్, నరహరి, గంగవ్వ శ్రీరాం, సంఘం కార్యదర్శి శశివర్ధన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుధీర్‌రావు